ఒంటెద్దు నరసింహారెడ్డి పరామర్శ

అంజిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఒంటెద్దు నరసింహారెడ్డి, నాయకులు

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 14: మండల పరిధిలోని వేపలసింగారం గ్రామానికి చెందిన సారెడ్డి అంజిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, శనివారం బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డి ఆయన ఇంటికి వెళ్లి అంజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, అన్నెం కొండారెడ్డి, అలీ, కేఎల్‌ఎన్ రెడ్డి, నగేశ్‌రాథోడ్, తోట బిక్షం, దొండపాటి అప్పిరెడ్డి, చంద్రమౌళి, బాలాజీ నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల సర్వేలో పొరపాట్లకు తావివ్వద్దు

- తాసీల్దార్ హిమబిందు

సమావేశంలో మాట్లాడుతున్న తాసీల్దార్ హిమబిందు

అనంతగిరి, డిసెంబర్ 14: ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని తాసీల్దార్ హిమబిందు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై ఆ కమిటీ సభ్యులు, అధికారులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దరఖాస్తుల పరిశీలన, సర్వేలో పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపీడీఓ సుష్మ, నాయబ్ తాసీల్దార్ శ్రీధర్, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలి

- పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

మఠంపల్లి, డిసెంబర్ 14: నల్లగొండలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మఠంపల్లి మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో కార్మిక, కర్షక, ప్రజా సమస్యల పరిష్కారానికి నాటి నుంచి నేటి వరకు అనేక పోరాటాలు చేపట్టిన ఘనత సీపీఐదే అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు కంబాల శ్రీనివాస్, చాంద్ పాషా,సైదావళి, సన్నెగండ్ల జాన్, సుబ్బారావు, సాంబ, సతీశ్, దాసరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి., ముఖ్య కార్యాలయము - నల్లగొండ.

అద్దె చెల్లించని మరియు వినియోగించని లాకర్లు తెరుచుటకు తుది ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా! ది. నల్లగొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు ఈ క్రింద తెలుపబడిన బ్రాంచిలలో ఖాతాదారులకు సంబంధించిన "సేఫ్ డిపాజిట్" లాకర్స్‌పై గత మూడు (3) సంవత్సరాలు పైబడి అద్దె చెల్లించని మరియు వినియోగించని లాకర్స్ అన్నింటిని బ్యాంకు వారి లాకర్స్ పాలసీ నియమ నిబంధనల ప్రకారం నోటీసు పంపించినా స్పందించని ఖాతాదారుల లాకర్స్‌ను బ్యాంకు ఉన్నతాధికారుల సమక్షంలో తెరువబడునని ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

లాకర్స్ అద్దె చెల్లించని మరియు వినియోగించని లాకర్ సభ్యులు వివరాలు :

క్ర.సం.	ఖాతాదారుని పేరు చిరునామా	లాకర్ సంఖ్య	బ్రాంచి పేరు
1)	శ్రీ వి. కమలాకర్, తం. చక్రవర్తి, నెహ్రూగంజ్, నల్లగొండ.	A/33	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
2)	శ్రీ కె. పుష్పగిరి, M/s. లక్ష్మిగణపతి వర్క్స్, సిమెంట్ రోడ్, నల్లగొండ.	A/49	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
3)	శ్రీ ఎన్. భిక్షమయ్య, నల్లగొండ.	A/54	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
4)	శ్రీ జి. యోగేశ్వర్ రావు, నల్లగొండ.	A/68	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
5)	శ్రీ ఎస్. నందయ్య, క్వార్టర్ నెం. 16, మున్సిపల్ క్వార్టర్స్, నల్లగొండ.	A/84	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
6)	శ్రీ మిర్యాల శ్రీనివాసులు, తం. రాములు, మునుగోడు.	B/35	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
7)	శ్రీ యం. రామకృష్ణారావు, తం. నర్సింహ్మా, శాంతినగర్, నల్లగొండ.	B/75	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
8)	శ్రీ పి. ఎలమంద, తం. రామబ్రహ్మం నారాయణ కాలనీ, పెద్దబండ, నల్లగొండ.	D/13	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
9)	శ్రీ బి. నరేష్, గ్రా॥ దుగ్యాల, మం॥ పి.ఏ.పల్లి.	D/70	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
10)	శ్రీ యం.డి.అబ్దుల్ గఫార్, తం.యం.డి.జాన్, బొట్టుగూడ, నల్లగొండ.	D/33	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
11)	శ్రీమతి వి. సంధ్యారాణి, భ. రామకృష్ణ, ఆర్.టి.సి.కాలనీ, నల్లగొండ.	D/42	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
12)	శ్రీ టి. వెంకటరెడ్డి, సిద్ధార్థ కాలనీ, డివికె రోడ్, నల్లగొండ.	D/77	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
13)	శ్రీ ఎస్. శ్రీనాథ్, శివాజీనగర్, నల్లగొండ.	E/77	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
14)	శ్రీ ఎన్. కిషోర్, శివాజీనగర్, నల్లగొండ.	E/78	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
15)	శ్రీ యం.డి.అబ్దుల్ గఫార్	F/34	ప్రధాన కార్యాలయము, నల్లగొండ.
16)	శ్రీ ఖాజా షౌకత్ అలీ, తం. రహత్ అలీ, దేవరకొండ	7	దేవరకొండ
17)	శ్రీ ఏరెడ్ల వెంకటనారాయణ రెడ్డి, తం.లచ్చిరెడ్డి, పి.ఏ.పల్లి.	31	దేవరకొండ
18)	శ్రీ యం.డి. రహీమ్, తం.ఉస్మాన్ అలీ, దేవరకొండ	34	దేవరకొండ
19)	శ్రీ మందన తులసీరాం సింగ్, తం.కిషన్ సింగ్, దేవరకొండ.	35	దేవరకొండ
20)	శ్రీ అంకం రాములు, తం.యాదగిరి, చింతపల్లి.	44	దేవరకొండ
21)	శ్రీ బొల్లేపల్లి నాగార్జున రాజు, తం.వెంకట్‌రాజు, దేవరకొండ.	47	దేవరకొండ
22)	శ్రీ డి. జనార్దన్‌రావు, తం.హనుమంతరావు, దేవరకొండ.	55	దేవరకొండ
23)	శ్రీ మంచికంటి నాగేశ్వర్‌రావు, తం. సత్యనారాయణ, హుజూర్‌నగర్.	18	హుజూర్‌నగర్
24)	శ్రీ మద్దురి వెంకటరెడ్డి, తం. సీతారాంరెడ్డి, హుజూర్‌నగర్	67	హుజూర్‌నగర్
25)	శ్రీ దయానందం మరియు శ్రీమతి సరోజని, నాగార్జునసాగర్, మిర్యాలగూడ.	A/12	మిర్యాలగూడ
26)	శ్రీమతి యేదోజు నీరజ, భ. పాండురంగాచారి, పాత బస్టాండ్, మోత్కూరు.	46	మోత్కూరు
27)	శ్రీ ఇమ్మడి వెంకటేశ్వర్లు, తం. రామయ్య, మునగాల	129	మునగాల
28)	శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, బరాఖత్‌గూడెం, మునగాల	114	మునగాల

పైన తెలిపిన లాకర్స్ తెరువబడు తేది. 31-12-2024

తేది. 14-12-2024 సం/- ఆర్. శంకర్‌రావు, ముఖ్య కార్యనిర్వహణాధికారి, డిసిసి బ్యాంక్, నల్లగొండ.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

నటీనటులు కావలెను
షార్ట్ ఫిలిమ్స్‌లో నటించుటకు నటనపైన ఆసక్తి గల నూతన నటీనటులు కావలెను. శ్రీ వేణుగోపాలస్వామి ఆర్ట్స్ ప్రొడక్షన్. గడ్డం ఉపేందర్ డైరెక్టర్. సంప్ర॥9010012948.
NLG-

WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

RENT COMMERCIAL
★ More Super Market Complex, 2nd Floor, 3800 Sft. with Lift Facility, Steps & Roads Front, Backside, Hyderabad Road Nalgonda, Cellar Parking. 9848432286.
NT-1620

HOUSE FOR SALE
House for Sale: Plot No.24. 3 ceters and 1BHK (200) Yards Sai vishwanath colony, Miryalaguda Road, Nalgonda, Contact No.8897054969.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | చౌటుప్పల్ : 9182777638

మానవతా విలువలకు ప్రాధాన్యమివ్వాలి

- ఒకటో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ

వేర్వేరుగా ఉంటున్న దంపతులను లోక్ అదాలత్‌లో ఒక్కటి చేస్తున్న న్యాయమూర్తులు

సూర్యాపేట లీగల్, డిసెంబర్ 14: సమాజంలో ప్రతి ఒక్కరూ మానవతా విలువలకు ప్రాధాన్యమివ్వాలని ఒకటో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ అన్నారు. జిల్లా కోర్టుల ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు, అంగవైకల్యం బారినపడిన వారికి రూ.41,68,300 నష్ట పరిహారంగా అందజేసినట్లు తెలిపారు. క్షణికావేశంలో గొడవ పడి వేర్వేరుగా జీవిస్తున్న దంపతులకు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆత్మకూర్.ఎస్ మండలం దుబ్బతండాకు చెందిన కోడూరు యాగయ్య, జానకి దంపతులను తిరిగి ఒక్కటి చేసినట్లు తెలిపారు. వీరితో పాటు మరో రెండు జంటలను జాతీయ లోక్ అదాలత్‌లో కలిపినట్లు వెల్లడించారు. కాగా, లోక్ అదాలత్‌లో భాగంగా సూర్యాపేటలో మొత్తం 3,048 కేసులను పరిష్కరించినట్లు న్యాయమూర్తులు వెల్లడించారు.

హుజూర్‌నగర్: కక్షిదారులు రాజీపడిన రోజే తీర్పులు వెలువరించడం లోక్ అదాలత్ ద్వారానే సాధ్యమని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ కోర్టులో నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1,700 క్రిమినల్, 8 సివిల్ కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. వివిధ కేసులకు సంబంధించి జరిమానాల రూపంలో రూ.15 లక్షలు జమ అయినట్లు వెల్లడించారు.

ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేసే వరకు ఉద్యమం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సైదులు

పాదయాత్ర చేస్తున్న సీపీఎం నాయకులు

మోతె, డిసెంబర్ 14: మండలంలోని రావిపహాడ్ గ్రామంలో ఎస్‌ఎంకే ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేసేంత వరకు ఉద్యమాలు చేపడతామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు, పాదయాత్ర రథసారథి మట్టిపల్లి సైదులు అన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలనే డిమాండ్‌తో సీపీఎం మోతె మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రెండో రోజైన శనివారం బుర్కచర్ల, అప్పన్నగూడెం, గోల్‌తండా, మేకలపాటి తండాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో సైదులు మాట్లాడారు. కాగా, పాదయాత్రకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, సర్వారం మాజీ సర్పంచ్ మిక్కిలినేని పురుషోత్తమరావు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పల్స మల్సూర్, మేకల శ్రీనివాస్, ఉప్పల మధు యాదవ్, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు బాణాల వెంకటరెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'రాజ్యాధికార సాధనకు ఏకం కావాలి'

హుజూర్‌నగర్, డిసెంబర్ 14: రాజ్యాధికారం సాధించాలంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణ నిరుపేదలు ఐక్యం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. హుజూర్‌నగర్‌లోని అనుముల లింగయ్య భవన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధించడం పెద్ద విషయం కాదని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకుడు యల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలిస్తున్న ట్రాక్టర్ బోల్తా

హుజూర్‌నగర్, డిసెంబర్ 14: ధాన్యం లోడుతో వెళ్తున్న ఓ ట్రాక్టర్ శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిర చౌక్ వద్ద బోల్తాపడింది. నడిగూడెం మండలం తెల్లబెల్లి నుంచి మిర్యాలగూడెం రైస్ మిల్లుకు ధాన్యం తరలిస్తున్న ట్రాక్టర్ మలుపు వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. పోలీసులు స్పందించి జేసీబీ సాయంతో ధాన్యాన్ని తిరిగి ట్రాక్టర్‌లోకి ఎత్తించి లోడ్ చేసి పంపించారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

గరిడేపల్లి, డిసెంబర్ 14: మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో నిరుపేద మహిళలు, వృద్ధులకు దాత గంధె ఉపేందర్‌రావు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పేదలకు దుప్పట్లు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కీత వెంకటేశ్వర్లు, కొనకంటి కోటేశ్వరరావు, ఊటుకూరి వెంకయ్య, ఊటుకూరి రాజు, దాసరపల్లి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

సూర్యాపేట టౌన్, డిసెంబర్ 14: సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బేబిమూన్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సంఘం బాధ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మలక్‌పేట యశోద ఆసుపత్రి వైద్యులు శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

నడిగూడెం, డిసెంబర్ 14: మండల కేంద్రంలోని కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న కల్యాణ మండపానికి గ్రామానికి చెందిన గుండు లింగరాజుసునీత దంపతులు శనివారం రూ.10 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండ వెంకటసత్యనారాయణ, వందనపు సూర్యప్రకాశ్‌రావు, భువనగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి

నూతనకల్, డిసెంబర్ 14: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి ఆశ్రితరెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. శీతాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇండ్ల మధ్య చెత్తకుప్పలు లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

తుంగతుర్తి, డిసెంబర్ 14: ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తునం అంజయ్య (43) కొన్నేళ్ల క్రితం బతుకుదెరువు కోసం కుటుంబంతో హైదరాబాద్‌కు వెళ్లాడు. ఇటీవల ఇంట్లో గొడవలు జరగడంతో నాలుగు రోజుల క్రితం గొట్టిపర్తికి వచ్చాడు. ఈ క్రమంలోనే తన వ్యవసాయ క్షేత్రంలోని మామిడి తోటలో చెట్టుకు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పత్తి మిల్లులో కార్మికుడు మృతి

నాగారం, డిసెంబర్ 14: జీవనోపాధి నిమిత్తం నెల రోజుల క్రితం మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కట్టె నానక్‌రామ్(26) ఈటూరులోని శ్రీ శ్రీనివాస పత్తి మిల్లులో పనిచేస్తున్నాడు. తాను రోజూ పడుకునే విధంగానే శుక్రవారం రాత్రి పత్తి బేళ్లపై నిద్రించాడు. అర్ధరాత్రి తర్వాత ప్రమాదవశాత్తు పత్తి బేళ్లు కూలి నానక్‌రామ్‌పై పడడంతో ఊపిరాడక చనిపోయాడు. మృతుడి భార్య కట్టె ప్రమీల బాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ ఐలయ్య వెల్లడించారు.

కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గం

తుంగతుర్తి, డిసెంబర్ 14: మండల కేంద్రం తుంగతుర్తిలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో కబడ్డీ అసోసియేషన్ మండల నూతన కార్యవర్గాన్ని అసోసియేషన్ రాష్ట్ర నాయకులు భూలోకరావు, కర్తయ్య సమక్షంలో శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా గుడిపాటి సైదులు, ప్రధాన కార్యదర్శిగా గాజుల యాదగిరి, చైర్మన్‌గా పెద్దబోయిన అజయ్, ఉపాధ్యక్షుడిగా ఎల్లబోయిన బిక్షంతో పాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ ఉద్యోగుల వేతనాలను పెంచాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య

కేజీబీవీ ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు, ఐఎఫ్‌టీయూ నాయకులు

తుంగతుర్తి, డిసెంబర్ 14: రాష్ట్రంలోని కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగుల కనీస వేతనాలను రూ.26 వేలకు పెంచాలని, వారి సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రం తుంగతుర్తిలోని కేజీబీవీ ఎదుట నాన్ టీచింగ్ ఉద్యోగులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తక్షణమే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి అందరినీ రెగ్యులర్ చేయాలని అన్నారు. కేవలం రూ.9,750 వేతనం చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేయిస్తున్నారని, కనీస వేతనాల జీఓల ప్రకారం కూడా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు సైదులు, నాన్ టీచింగ్ ఉద్యోగులు నసీమా, రేణుక, శోభ, వెంకటలక్ష్మి, మహిబు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో పెండింగ్ కేసుల పరిష్కారం

- సీనియర్ సివిల్ జడ్జి సురేశ్

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సురేశ్

కోదాడ, డిసెంబర్ 14: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ చక్కటి మార్గమని సీనియర్ సివిల్ జడ్జి సురేశ్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లోక్ అదాలత్‌తో కక్షిదారులకు డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, పట్టింపులకు పోయి కక్షిదారులు నష్టపోవద్దని సూచించారు. కోదాడలోని అన్ని కోర్టులలో కలిపి సివిల్, క్రిమినల్ కేసులతో పాటు రాజీ పడదగిన 2,132 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌ఆర్‌కే.మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు పద్మ, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, న్యాయవాదులు నాగేశ్వరరావు, హనుమంతరావు, రంగారావు, శరత్ బాబు, యశ్వంత్, మురళి, నరసయ్య, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

నడిగూడెం, డిసెంబర్ 14: కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సిరిపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూత్కూరి వెంకటరెడ్డి, మొక్కా బిక్షపతి, శెట్టి జ్యోతిసతీశ్, పీపీఎస్ చైర్మన్ గోసుల రాజేశ్, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి'

పెన్‌పహాడ్: సమావేశంలో మాట్లాడుతున్న వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య

పెన్‌పహాడ్, డిసెంబర్ 14: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో కాస్మోటిక్, డైట్ ఛార్జీలను పెంచిందని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. శనివారం దోసపహాడ్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో కాస్మోటిక్, మెస్ ఛార్జీల పెంపు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి, ఎస్‌ఐ గోపికృష్ణ, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా పలు పాఠశాలల్లో, హాస్టళ్లలో అధికారులు మెనూను ప్రారంభించారు.

హుజూర్‌నగర్: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హుజూర్‌నగర్‌లోని రెసిడెన్షియల్ స్కూల్‌లో కాస్మోటిక్, మెస్ ఛార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు.

కేజీబీవీ ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 14: మండల పరిధి ఇమాంపేట సమీపంలోని కేజీబీవీ ప్రహరీ, ప్లే గ్రౌండ్ నిర్మాణానికి రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. స్ప్రెడ్ ఇండియా, సువెన్ ఫార్మా కంపెనీ సహకారంతో రూ.7 లక్షల వ్యయంతో ప్రహరీ, ప్లే గ్రౌండ్ నిర్మాణం చేపట్టనున్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పూలన్, ప్రత్యేకాధికారి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మామిళ్లగూడెంలో కంటి వైద్య శిబిరం

మోతె, డిసెంబర్ 14: మామిళ్లగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయంలో సూర్యాపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కోడె వాసు సహకారంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, ఉప్పుల రాజేంద్రప్రసాద్, లక్ష్మీకాంతారావు, సుధాకర్, ఉన్నం సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బయ్యా నారాయణ, పాఠశాల కరస్పాండెంట్ జానిమియా, ప్రిన్సిపాల్ సఫియా, డీన్ మహమ్మద్, డైరెక్టర్ సయ్యద్ మియా పాల్గొన్నారు.

'ఇందిరమ్మ ఇండ్లకు అర్హులనే ఎంపిక చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు, డిసెంబర్ 14: ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి అర్హులనే ఎంపిక చేయాలని ఎంపీడీఓ గిరిబాబు సూచించారు. శనివారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగదీశ్, కోదాడ నియోజకవర్గ హౌసింగ్ ఏఈ జేవీఎస్.మూర్తి పాల్గొన్నారు.

'సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి'

నేరేడుచర్ల, డిసెంబర్ 14: సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు ఆర్.ఉపేందర్, రాహుల్, జి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ


ఉత్తమ ఫలితాలు సాధించిన జయ పాఠశాల విద్యార్థులు


ఉత్తమ ర్యాంకులు సాధించిన సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 14: ప్రతిష్టాత్మక ఏఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సూర్యాపేటలోని జయ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 57 మంది విద్యార్థులు రెండో లెవల్ పరీక్షకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. తమ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు.

సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు..

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ ప్రకాశ్ రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థిని శ్రీజ 8వ ర్యాంక్, సాయి సృజన 9వ ర్యాంక్, సాయిగోకుల్ 10వ ర్యాంకుతో పాటు మొత్తం 15 మంది విద్యార్థులు రెండో లెవల్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు.